తాటి ముంజలకు భలే గిరాకీ..

-మండుటెండల నుండి ఉపశమనం
-నగరంలో జోరుగా సాగుతున్న అమ్మకాలు
-ఉపాధిపొందుతున్న వ్యాపారులు

హైదరాబాద్,ఏప్రిల్ 20 ,ప్రభాతవార్త:
తాటి ముంజలు వీటిని ఇష్టపడనివారంటూ ఉండరు.ఎవరికైనా రోరూరాల్సిందే. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తింటారు. వేసవి నేపథ్యంలో నగరంలో తాటిముంజల విక్రయాలు జోరందుకున్నాయి. తాటి ముంజల సీజన్ వస్తే నగరవాసులకు పండగే.. ఎందుకంటే ప్రస్తుతం మార్కెట్లో దొరికే పండ్లను వివిధ రకాలు కెమికల్స్ కలిపి బలవంతంగా పండించి మన ముందుకు తీసుకొస్తున్నారు.అదే తాటి ముంజలైతే చెట్టునుండి ముంజ తయారైన తర్వాతే తీయాలి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచివి. వీటిని తినడానికి భయపడాల్సిన అవసరమే లేదు.అందుకే మనలాంటి వాళ్లకు వేసవికాలంలో దొరికే తాటిముంజలే ప్రత్యేకం. నగరంలోని సాగర్‌రింగ్‌రోడ్డు,ఉప్పల్ ,కొత్తపేట్ ప్రాంతాల్లో వివిధ జిల్లాల నుండి ట్రాలీలో తాటిముంజను తీసుకువచ్చి ఇక్కడ ఫుట్‌పాత్‌లపై పెట్టి విక్రయిస్తున్నారు.తాటి చెట్ల నుండి లభించే ముంజలకు నగరంలో భలే డిమాండ్ ఉంది. గత రెండు ఏళ్ల క్రితంవరకు డజను 80నుంచి 100 పకికిన పలికిన ముంజలు ఇప్పుడు 100నుంచి 120 రూపాయలవరకు పలుకుతుంది. ఇవికేవలం ఒక్కరోజు మాత్రమే తినాలి.ఎక్కువ రోజులు నిల్వఉండవు.ప్రకృతి ప్రసాదించిన తాటి ముంజలు మనిషి ఆరోగ్యానికి మంచి మేలుచేస్తుందని వైద్యులు అంటున్నారు.మనం నిత్యం తీసుకునే ఆహారంలో కల్తీ ఉంటుందేమేగానీ తాటి ముంజల్లో ఎలాంటి కల్తీ ఉండదని అంటున్నారు. తాటి ముంజలు తీసుకోవడం ద్వారా మనిషి శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి,జీర్ణక్రియ బాగా జరుగుతుందంటున్నారు. తాటిముంలు తీసుకువచ్చిన రోజే విక్రయిస్తే లాభం ఉంటుంది.మరునాడు విక్రయించాలంటే సాహసంతో కూడిన పని.ఎక్కువ నష్టాలు మూటగట్టుకోవాల్సిందేనని వ్యాపారులు అంటున్నారు.తాటి చెట్టునుండి మండువేసవిలో కాయలు కాస్తాయి.ఒక్కోకాయలో మూడు నుండి నాలుగు వరకు తాటి ముంజలు ఉంటాయి.ఏప్రిల్‌లో ప్రారంభమై మేవరకు కేవలం నెలరోజులు మాత్రమే ఈముంజల సీజన్ ఉండటం వల్ల ఈసమయంలో గిరాకీ కూడా ఎక్కువగా ఉంటుంది.

ఆరోగ్యానికి మేలు..
తాటి ముంజులు తొలువగానే మధ్యలో కొంత నీరు ఉంటుంది.ఆనీరు మాత్రం నోరూరించే రుచిగా ఉంటుంది.వేసవిలో ఎండ నుండి ఉపశయనం పొందేందుకు ఈముంజలు ఎంతగానో ఉపయోగడతాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గి,జీర్ణక్రియ బాగా జరుగుతుంది.శరీరానికి మంచి చల్లధనాన్ని అందిస్తుంది.ఎండాకాలం ఈతాటి ముంజల్లో ఉండే నీళ్లు చలువ చేస్తాయి .ముఖ్యంగా చిన్న పిల్లలకు,వృద్ధులకు చాలా మ ంచింది.వీటిలో అధికంగా తేమ,తక్కువగా కొవ్వుపదార్థాలు కలిగి చిన్నారులకు, గుండె జబ్బుల ఉన్నవారికి,షుగర్ వ్యాధిగ్రస్తులకు, స్థూలకాయులకు ఎంతోగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యానికి దోహదం చేయడంతో పాటు దాహార్తికి కూడా మంచి విరుగుడు తాటి ముంజలు.

తాటి ముంజల రుచే వేరు..
ముంజల్ని,కాయ నుండి బ్రొటనవేలితో తోడుకు తినడంలో ఉండే మజాయే వేరు..ఆమజా తీసిన ముంజలు తింటే రాదు.బొటనవేలితో ముంజ తోడుకు తినటం వల్ల వస్తుంది.అందులో నీల్లు పోకుండా తినడం అందరికీ రాదు,ఇవిఎండ నుండి వడదెబ్బనుండి ప్రజలను సంరక్షిస్తాయి.కొంత మంది కాస్తగట్టిగా ఉండే ముంజల్ని ఇష్టపడతారు.అవి కొబ్బరిలా కసకసమంటూ ఉంటాయి.

ఉపాధి పొందుతున్న వ్యాపారులు..
గ్రామీణ ప్రాంతాల నుండి తెచ్చే గౌడకులస్తుల నుండి కొనుగోలు చేసే వ్యాపారులు, తిరిగి వాటిని అమ్ముకునే చిల్లర వ్యాపారులకు విక్రయిస్తారు. వారు 100డజన్ నుండి 120రూపాయల వరకు అమ్ముతుంటారు. ధర ఎంతైనా ఏడాదిలో నెలరోజుల మాత్రం నగరవాసులు ముంజలు తినడానికి ఎంతో ఇష్టపడుతారు.ముంజల్లో ఉండే తియ్యనినీరు,మృదువైన గుజ్జు ముంజలను చూడగానే మనస్సు దోచేస్తుంది.సరిహద్దు జిల్లాలు..నల్గొండ జిల్లా వెల్మకన్నె, చీకటిమామిడి, ఎల్లలగూడం చింతపల్లి ..మహమూబ్‌నగర్ జిల్లా మాడ్గుల,నాగిల్ల,ఆమన్‌గల్ ప్రాంతాలనుండి తాటిముంజలు తీసుకువచ్చి సాగర్‌రింగ్ రోడ్డు, ఉప్పల్ రింగ్ రహదారిపై ఉదయం నుండి సాయంత్రం వరకు విక్రయించి ఉపాధిని పొందుతున్నారు.

హైదరాబాద్ వార్త

మహిళాసంఘాలకే పార్కుల నిర్వహణ బాధ్యత

-బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే జరిమానా
-రోడ్లను ఆక్రమించిన వారిపైనా చర్యలు
-వాణిజ్య సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి
:ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త
బహిరంగ ప్రదేశాల్లో భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి వారికి జరిమానా విధించనున్నట్లు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ (ఎంఎంసి) కమీషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నాగోల్ సర్కిల్ పరిధిలోని త్యాగరాజ నగర్ కాలనీ, ఆనంద్‌నగర్ జీఎస్ఐ రోడ్ ప్రాంతాల్లో అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. త్యాగరాజనగర్ కాలనీలో పర్యటించిన కమీషనర్ రోడ్లపై ఎలాంటి చెత్త లేకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి వారికి జరిమానా విధించనున్నట్లు తెలిపారు. రోడ్లను అక్రమించి వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులపై పోస్టర్లు అతికించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేసి, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జీఎస్ఐ రోడ్డులో పర్యటించిన కమీషనర్ స్థానికంగా ఉన్న వాణిజ్య సంస్థల ట్రేడ్ లైసెన్స్‌లను పరిశీలించారు. ప్రతి ఒక్క వ్యాపారి తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళ మండలి సభ్యులతో సమావేశమయ్యారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు టైలరింగ్ ఆధారిత ఉపాధి అవకాశాలను ప్రోత్సహిస్తూ, తక్కువ వడ్డీతో ఆర్థిక సహాయం అందించే అంశంపై అవగాహన కల్పించారు. హయత్‌నగర్ ఆదర్శ మహిళా సంఘానికి పార్కుల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలన్నారు. అంతేకాకుండా మాన్సూరాబాద్ చెరువును పరిశీలించారు. చెరువు పరిస్థితులను సమీక్షించి, నీటి నాణ్యతను మెరుగుపర్చేందుకు గుర్రపు డెక్క తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.

మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన...
స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని యూసీడీ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం కార్పొరేషన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో విస్తృత స్థాయిలో నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్లు మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, ఉపాధి మరియు ఆర్థిక అభివృద్ధి పథకాల గురించి వివరంగా తెలియజేశారు. స్వయం ఉపాధి అవకాశాలు, తక్కువ వడ్డీ రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే పథకాలపై స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీలు, ఏఎంసీలు, డీపీఓలు, సీఓలు,ఆర్పీలు చురుకుగా పాల్గొని, సంఘ సభ్యులతో పరస్పర చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఎంఎంసి యూసీడి విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్ కుమార్ అన్ని సర్కిళ్ల డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజావాణిలో 27 వినతుల స్వీకరణ...
ప్రజలు సమస్యలను నేరుగా విన్నవించుకునేందుకు సోమవారం ఎంఎంసి కమిషనం టి. వినయ్ కృష్ణారెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని తార్నాకలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొని సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 27 వినతిపత్రాలు అందగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపించి తక్షణ పరిష్కారం కోసం కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని, వాటి పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన వి నతిపత్రాలలో ఇంజినీరింగ్ విభాగంలో 6,టౌన్ ప్లానింగ్ విభాగంలో 18తో పాటు ఎఫ్అండ్ఏ, రెవెన్యూ,అడ్మిన్ తదితర విభాగాల సమస్యలపై ప్రజల నుంచి నేరుగా వినతపత్రాలను కమిషనర్ స్వీకరించారు.

గురుకులాల్లో విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-కలెక్టర్ హరిచందన దాసరి

మహేంద్రహిల్స్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినీలతో కలిసి లంచ్ చేస్తున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

కంటోన్మెంట్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:
గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. సోమవారం సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల స్కూల్, జూనియర్ కళాశాలను సందర్శించి అందులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటశాల ఆవరణ, ప్రొవిజన్ స్టోర్‌ను పరిశీలించారు. పరిశుభ్రత,ప్రమాణాలు పరిశీలించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి రోజు అందజేస్తున్న ఆహారపు మెను అమలు తీరు, ఆహారపు నాణ్యత,పోషకాహార మార్గ దర్శకాలు ఎలా అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో కలిసి లంచ్ చేశారు. అదే విధంగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సాధించిన టాపర్లను కలెక్టర్ శాలువకప్పి ఘనంగా సత్కరించారు. విద్యార్థులు అకాడమిక్ ఎక్స్‌లెన్స్ కోసం ప్రయత్నిస్తూ ఐఏఎస్,ఐపిఎస్ వంటి సివిల్ సర్వీస్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా పోటీ పడాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఇన్‌ఛార్జి ఆర్.డిఓ. కె.రామక్రిష్ణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,జిల్లా కో ..ఆర్డినేటర్ ఎస్. సునీత, సోషల్ వెల్ఫేర్ డిప్యూడైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మోసపోయాం..మాకు న్యాయం చేయండి

-హైడ్రా కమిషనర్‌కు అమీన్‌పూర్ వాసుల వినతి

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
"ప్రభుత్వ భూమి అని మాకు తెలియదు.. అందరూ కొనుక్కుంటున్నారు.. అలాగే మేమూ కొనుక్కున్నాం.. ఇప్పుడు వారిని అడిగితే మాకేమి తెలీదు.. ఖాళీ జాగా ఉంచొద్దు.. వెంటనే ఇల్లు కట్టుకోండి అని చెబితే మీరు వినలేదని తిరిగి మమ్మలనే దబాయిస్తున్నారు. మా డబ్బులు మాకిచ్చేయండి అంటే.. అవెప్పుడో ఎవరి వాటాలు వారికి వెళ్లిపోయాయి.. మా దగ్గర లేవని దాటేస్తున్నారు. మా నోటరీలు.. అగ్రిమెంట్లు చూసి ప్రభుత్వమే మాకు న్యాయం చేయాలి" అంటూ వందలాది మంది సోమవారం హైడ్రా ప్రజావాణికి వచ్చి కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. కూలీ డబ్బులు చిట్టీలు వేసుకుని.. ఊళ్లలో ఉన్న కాస్త పొలం అమ్ముకుని నానా అవస్థలు పడి ప్లాట్లు కొనుక్కొన్నాం. ఇప్పుడెవరూ పలకడంలేదు.. ప్రభుత్వమే న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. వీటికి తోడు.. నగరంలో ప్రభుత్వ భూములు, యూఎల్‌సీ ల్యాండ్స్, అసైన్డ్ భూములు కబ్జాలకు గురౌతున్నాయని ఫిర్యాదు చేశారు. ఔటర్ రింగురోడ్డు నిర్మాణంలో సేకరించిన అసైన్డ్ భూముల్లో మట్టిని అమ్ముకున్నవారే.. ఇప్పుడు ఆ భూములను కూడా కబ్జా చేయాలని ప్రయత్నిసున్నారని దుండిగల్ గ్రామ నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆ భూములు అసైనీలకు దక్కాలి.. లేదంటే ప్రభుత్వానికి ఉండాలి కాని మధ్యలో కబ్జాదారుల పాలవ్వకుండా చూడాలని కోరారు.

బ్లూసీ వెనుక ఉన్న 2 ఎకరాలను కాపాడండి..
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని బ్లూసీ హోటల్ వెనుక ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ప్రభుత్వ భూమిని కొట్టేయాలని అక్కడివారు కేసులు ఒకరిపై ఒకరు వేసుకుని నడిపిస్తున్నారని.. ఈ విషయంలో హైడ్రా చొరవ తీసుకుని కాపాడాలన్నారు. కిక్కిరిసిన జనాభా ఉన్న ఈ ప్రాంతంలో పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి విలేజ్ సర్వే నంబరు 54లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామంలోని సర్వే నంబరు 100, 101లో ఎకరా ప్రభుత్వ భూమి ఉంటే స్థానికంగా ఉన్న వారు కబ్జా చేస్తున్నారని శ్రీశక్తి మహిళా మండలి ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్ బేగంపేటలోని బ్రాహ్మణవాడి సర్వే నంబరు 210లో 3 వేల గజాల స్థలం ప్రభుత్వానిది కాగా.. కబ్జాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. సైదాబాద్‌లో ఫిష్ మార్కట్ వద్ద ఓపెన్ ప్లేస్ 4083 గజాలుంటే.. దానిని పిల్లల కోసం పార్కును అభివృద్ధి చేయాలని మేమంతా జీహెచ్‌ఎంసీని కోరుతుంటే.. మధ్యలో వేరే వ్యక్తులు వచ్చి కబ్జాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తమదంటే తమదని ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ భూమిపై కోర్టుకెక్కడం.. వాళ్లలో ఎవరో ఒకరు సొంతం చేసుకుంటున్నారని.. రెవెన్యూ, జీహెచ్ ఎంసీకి కూడా ఫిర్యాదు చేశామని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

కంచన్‌బాగ్‌లో ముగ్గురు సెల్‌ఫోన్ స్నాచర్ల అరెస్టు

సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: కంచన్‌బాగ్ పోలీసులు ముగ్గురు సెల్‌ఫోన్ స్నాచర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రాయణగుట్ట ఏసిపి ఎ.సుధాకర్ సోమవారం ఎస్‌హెచ్‌ఓ జె.బాలరాజు, ఎస్ఐ కె.రాజు, క్రైం స్టాఫ్‌తో కలసి దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీ ఉదయం సయ్యద్ నజీర్ అహ్మద్(59) డిఎంఆర్ఎల్ చౌరస్తాలోని టిఫిన్ సెంటర్‌కు వెళ్లి టిఫిన్ పార్సిల్ తీసుకుని ఇంటికి వస్తుండగా వెనుక నుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు అతని షర్ట్ పాకెట్‌లో ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కుని పరారయ్యారు. దీంతో బాధితుడు కాంచన్‌బాగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితులు అంబట నరేష్(36), బానాల అరుణ్ కుమార్(25), మేకల చిరంజీవి(33)లను అరెస్టు చేశారు. ఈ కేసులో సెల్ ఫోన్‌ను స్నాచింగ్ చేసిన మరో నిందితుడు వసంత్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. విజయనగరం జిల్లా పెద్దనదిపల్లి కాపు వీధికి చెందిన అంబట నరేష్, అలియాస్ కావటి నరేష్ నాదర్‌గూల్‌లోని అశోక్‌రెడ్డి కాలనీలో నివాసముంటున్నాడు. ఇతనిపై ఎస్.ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నాయి. కుతుబుల్లాపూర్ చంద్రగిరికి చెందిన బానాల అరుణ్ కుమార్‌పై జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజా పోలీస్ స్టేషన్‌లో, భువనగిరి, శ్రీకాళహస్తి, నగరంలోని మార్కెట్, పటాన్ చెరు, ఉస్మానియా యూనివర్సిటి పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని డోన్ జిల్లా వైఎస్ఆర్ నగర్‌కు చెందిన మేకల చిరంజీవిపై గూటి, నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. సెల్ ఫోన్‌లు స్నాచింగ్ చేయడంలో అంబట నరేష్ సిద్ధహస్తుడని, వృద్ధులు, మధ్య వయస్కులు, పరధ్యానంగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని ఫోన్లను లాక్కుని పరారవుతాడని పోలీసులు తెలిపారు. అంబట నరేష్ సెల్ ఫోన్లను స్నాచింగ్ చేస్తున్న సమయంలో నిందితులు బానాల అరుణ్ కుమార్, మేకల చిరంజీవిలు పరిసరాలను గమనిస్తూ అతనికి సహాయం చేస్తారని పోలీసులు పేర్కొన్నారు. నిందితుల నుండి 10 సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఉద్యోగం తొలగించడంతోనే హత్యాయత్నం

-వ్యక్తికి తీవ్ర గాయాలు...నిందితుడు అరెస్టు

అత్తాపూర్ ఏప్రిల్20,ప్రభాతవార్త : ఉద్యోగం నుండి తొలగించడంతో కక్ష్య పెంచుకున్న కార్మికుడు మరో ఉద్యోగిపై హత్యయత్నానికి పాల్పడిన ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు వివరాల ప్రకారం... అత్తాపూర్ పరిధిలో సులేమాన్ నగర్‌లో మెట్రో ఫర్నిచర్‌లో యూపి రాష్ట్రనికి చెందిన మహమ్మద్ అహ్మద్ (38)లు పని చేస్తున్నాడు.అదే ఫర్నిచర్ షాప్‌లో మహ్మద్ సయ్యద్ మజార్ , అజీజ్ అనే ఇద్దరు సహయకులు పని చేస్తున్నారు.ఈ క్రమంలో రెండు నెలల క్రితం మహ్మద్ అనే కార్మికుడిని పనిలో నిర్లక్ష్యం కారాణంగా తొలగించారు.దీంతో అతని స్థానంలో అజీజ్ అనే కార్మికుడిని నియమించారు.దీంతో కక్ష్య పెంచుకున్న నిందితుదు కార్మికుడు మహ్మద్ పలుమార్లు దుకాణానికి వచ్చి బెదిరింపులకు పాల్పడుతూ ఇతర కార్మికులను భయాందోళనకు గురిచేసేవాడు. ఆదివారం రాత్రి సమయంలో ఫర్నిచర్ షాప్‌లోకి ప్రవేశించిన నిందితుడు నిద్రపోతున్న అజీజ్‌పై కత్తితో ఒక్కసారిగా దాడికి పాల్పడాడు.దీంతో వేరే సెక్షన్‌కు చెందిన అమీర్ అనే కార్మికుడు యాజమాని మహమ్మద్ ఇమ్రాన్, ఫిర్యాదారుడుకి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలపాలైన అజీజ్‌ను ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని నిందితుడిని ఆరాంఘర్ చౌరస్తాలో అదుపులోకి తీసుకున్నారు.

ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తోంది

-ఎమ్మెల్యే దానం నాగేందర్

మేళాకు హాజరైన ఎమ్మెల్యే దానం నాగేందర్, మిర్జా రఫీక్‌బేగ్ తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్ 20, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు టూరిస్టు పాలసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రోత్సహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలన్నింటిని ప్రతి ఒక్కరు సందర్శించాలని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేం దర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వేదికగా మిర్జా రఫీక్ బేగ్ వినూత్నంగా వింటర్ ఉత్సవ్ మేళా పేరుతో ఏర్పాటుచేసిన ఎగ్జిబీషన్ ప్యారిస్ అందాలను పరిచయం చేస్తూ ఏర్పాటుచేసిన ఐఫిల్ టవర్, సెరియల్ వాటర్ పాల్ను దానం నాగేందర్ ప్రారంభించారు. వేసవి కాలంలో సాగర తీరంలో అత్యంత అద్భుతంగా ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళాను పిల్లలు, పెద్దలు సందర్శించి ఆహ్లాదంగా గడపవచ్చని తెలిపారు. ప్రపంచంలోని అద్భుత వింతలను ఒక్కొక్కటిగా పరిచయం చేస్తూ ప్రతి సంవత్సరం కొత్త థీంతో ఎగ్జిభీషన్ ఏర్పాటు చేయడంతో పాటు రెండు, మూడు నెలల పాటు వందల మందికి ఉపాధి కలిగిస్తున్నారని నిర్వాహకుల ను అభినందించారు. ఈసందర్భంగా మిర్జా రఫీక్ బేగ్ మాట్లాడుతూ సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుందని కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి ఆహ్లాదంగా గడపవచ్చని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులు పునరావృతం కావొద్దు

-సిఎంసి కమిషనర్ సృజన

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న సిఎంసి కమిషనర్ జి.సృజన

హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
ప్రజావాణిలో ఒకసారి వచ్చిన ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా కూడాల్సిన బాధ్యత అధికారుల దేనని అందుకు అధికారులందరూ సమయంతో పనిచేసి పరిష్కరించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం సిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యలయంలో కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పాలన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌరులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, తక్షణ పరిష్కారం పొందేందుకు ఈ వేదిక ఎంతో దోహ దపడుతోందన్నారు. అందిన అన్ని ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో అను సంధానంగా ఉండే ప్రజావాణి కార్యక్రమం పౌరులకు యంత్రాంగానికి మధ్య వారధిలా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో 43 ఫిర్యాదులు రాగా... అందులో ప్లానింగ్ 2 4 ఇం జనీరింగ్-7 ఫైనాన్స్ అకౌంట్స్-4అర్బన్ బయోడైవర్సిటీ-3రెవెన్యూ-2 చెరువులు-1పారిశుధ్యం-1వెటర్నరీ-1 అందాయి.

ఉదయం 5గంటల నుంచే మెట్రో రైళ్లు..!

-ప్రయాణికుల అవసరాల దృష్ట్యా
-సిఎస్‌కు విజ్ఞప్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం

హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త
మెట్రో ప్రయాణికులకు ప్రభుత్వం త్వరలోనే అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పే అవకాశం ఉంది. ఎందుకంటే ఇకపై తెల్లవారుజామున 5 గంటల నుంచే ప్రయాణికులకు మెట్రో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. ప్రయాణికుల అవసరాల దృష్ట్యా 5గంటల నుంచే మెట్రోలను నడపాలని దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్ కుమారు తాజాగా తెలంగాణ సీఎస్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయన దీనిని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు రోజూ అనేక రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయని.. ఇలా వచ్చే రైళ్లన్ని ఉదయం 4-5 గంటల మధ్యలోనే హైదరాబాద్‌లోని కీలక స్టేషన్‌లైన సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి స్టేషన్ చేరుకుంటున్నాయని తెలిపారు. అంతేకాదు హైదరాబాద్ నుంచి వివిధ రాష్ట్రాలకు వెళ్లే వందేభారత్ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లు సైతం అదే సమయంలో బయల్దేరుతున్నాయన్నారు. ఈ సమయంలో మెట్రో సేవలు అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆయన తెలిపారు.అంతేకాదు ప్రస్తుతం నాగోల్, మియాపూర్, ఎల్‌బీనగర్ వంటి స్టేషన్‌ల నుంచి ఉదయం 6 గంటలకే మెట్రోలు స్టార్ట్ అవుతున్నా.. అవి నాంపల్లి, సికింద్రాబాద్ స్టేషన్‌లకు చేరుకునేందుకు దాదాపు అరగంటపై పైన పడుతుంది. దీంతో ఈ మెట్రోలు స్టేషన్‌లను చేరుకునేందుకు సుమారు 6:30గంటలు నుండి, 6:45 గంటలు అవుతుందన్నారు. ఇదే విష యంపై గతంలోనూ మెట్రోరైలు లిమిటెడ్ ఎండీకి లేఖ రాశామని కానీ అప్పుడు సాంకేతిక అంశాలు, నిర్వహణ కారణాల నేపథ్యంలో మెట్రో సమయంలో మార్పులు చేయలేమనిఎల్అండ్‌టీహెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెలిపి నట్టు చెప్పారు. కనీసం ఇప్పుడైనా ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టిసారించి మెట్రో రైళ్లను ఉదయం 5గంటల నుంచి నడిపేలా చూడాలని జీఎం సీఎస్‌ను కోరారు.

సినీ నటి అనసూయపై అసభ్యకరంగా పోస్టులు..నిందితుడి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: సినీ నటి అనసూయ భరద్వాజ్‌పై అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు వుంచడంతో పాటు అడ్డగోలు గా కామెంట్లు చేసిన సైబర్ నేరగాడిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి సాయి మనోహర్ సోమవారం మీడియాకు వెల్లడించారు. గత ఏడాది డిసెంబర్ నెలలో సినీ నటి అనసూయ భరద్వాజ్‌పై అసభ్యకరంగా సోషల్ మీడియా లో పోస్టులు వుంచడంతో ఆమె దీనిపై సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై బిఎన్ఎస్‌లోని 351, 356, 75, 79, 336 (4), ఐటి చట్టంలోని సెక్షన్ 66ఈ, 67 కింద కేసు నమోదు చేశారు. నిందితుడి ఇన్‌స్టాగ్రాం ఆధారంగా అతన్ని నాగార్జునసాగర్‌లోని తిరుమల్‌గిరి మం డలం అల్వాల గ్రామానికి చెందిన దోరెప ల్లి చంటి (30)గా గుర్తించారు. నిందితుడిని సోమవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సోషల్ మీడియాలో అడ్డగోలు పోస్టింగులు వుంచే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని డిసిపి సాయి మనోహర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

డాక్టర్.నాగ్‌నాథ్ మాశెట్టికి సామాజిక అవార్డు ప్రధానం

నాగ్‌నాథ్ మాశెట్టికి సామాజిక అవార్డు ప్రధానం చేస్తున్న డాక్టర్.బసవ లింగ పట్టా దేవర

చార్మినార్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త : పాతబస్తీ ఘాన్సీ బజార్ కోకరి వాడి ప్రాంతానికి చెందిన తెలంగాణ బసవ కేంద్రం అధ్యక్షులు డాక్టర్.నాగ్‌నాథ్ మాశెట్టికి ఉత్తమ సామాజిక సేవా అవార్డు 2026 లభించింది.డాక్టర్.చిన్న బసవ పట్ట దేవర 27వ స్వర్ణోత్సవాలు సందర్భంగా కర్ణాటకలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్.బసవ లింగ పట్టదేవర తెలంగాణ బసవ కేంద్రం అధ్యక్షులు నాగ్‌నాథ్ మాశెట్టికి సామాజిక సేవా అవార్డును ప్రధానం చేశారు.ఈసందర్భంగా నాగ్‌నాథ్ మాశెట్టి కోకరివాడిలో మాట్లాడుతూ బసవ కేంద్రం చేపట్టిన సేవలను గుర్తించి తనకు సామాజిక అవార్డు అందించి నందుకు హీరేమాట్ సంస్థాన్‌కు చెందిన డాక్టర్ బసవ లింగ పట్ట దేవరకు ధన్యవాదాలు తెలిపారు.

సనాతన ధర్మ రక్షకులు శంకరాచార్యులు

ప్రసంగిస్తున్న సిబిఐ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ

చిక్కడపల్లి ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) : సనాతన ధర్మ రక్షకులు అదిశంకరాచార్యులు అని సిబిఐ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగ రాయగానసభలో ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా కళా సుబ్బారావు కళా వేదికలో భారతీయ తత్వవేత్త, వేదంతవేత్త ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి.ఎస్. జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు ప్రముఖులు పాల్గొని శంకరాచార్యుల సేవలను స్మరించుకున్నారు. ముఖ్య అతిధిగా హాజరైన జస్టిస్ నాగమారుతి శర్మ మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక చరిత్రలో ఆదిశంకరాచార్యుల వారు చిరస్మరణీయులని కొనియాడారు. అతి పిన్న వయసులోనే దేశంలోని నాలుగు దిక్కుల యందు పీఠాలను స్థాపించి, అద్వైత సిద్ధాంతాన్ని లోకానికి చాటిచె ప్పారని గుర్తుచేశారు. సనాతన ధర్మాన్ని పునరుద్ధరించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని, నేటి తరం ఆయన బోధనలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. గానసభ అధ్యక్షుడు జనార్ధన మూర్తి మాట్లాడుతూ.. మహానుభావు ల స్మృతులను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఖిమధు రస్మృతులుఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు చంద్రశేఖర్, ఆధ్యాత్మికవేత్త వీణాపాణి ఉన్నారు.

సామాజిక సేవలో రాజకీయాలకు తావులేదు

వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఎస్. మనోహర్ రెడ్డికి సుందరయ్య పార్కు వాకర్స్ కోసం ఫర్నిచర్ ను అందిస్తున్న టీపీసీసీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ ఛైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 20,ప్రభాతవార్త : సామాజిక సేవలో రాజకీ యాలకు తావులేదని టీపీసీసీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ ఛైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్ రూపించారు. సోమవారం బాగ్ లింగం పల్లి సుందరయ్య పార్కులోని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఎస్. మనోహర్ రెడ్డి సమక్షంలో సభ్యుల సౌకర్యార్థం తాను ఇచ్చిన హామీ మేరకు 50 కుర్చీలు, 4 టేబుళ్ల ను ఉదారంగా క్లబ్ అధ్యక్షుడు ఎస్. మనోహర్ రెడ్డికి ఆనందించా రు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, వాకర్ల సంక్షేమం కోసం రాజేష్ కుమార్ అగర్వాల్ ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేకుండా, స్వచ్ఛమైన సేవా దృక్పథంతో ఈ విరాళం అందించడం అభినందనీయమన్నారు. క్లబ్ సభ్యులందరి తరఫున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు సంపత్ రెడ్డి, లక్ష్మణ్ వర్మ, నవ్వ రాజు, రఘువీర్, రాములు, కూరగాయల శ్రీను వాకర్లు పాల్గొన్నారు.

మిఠాయిలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు పెద్దోజు రవీందర్ చారి, నాయకులు

చార్మినార్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మాజీ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీందర్ చారి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.టిడిపి నాయకులు స్థానిక ప్రజలకు మిఠాయిలు,కేకులు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా మాజీ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీందర్ చారి మాట్లాడుతూ టిడిపి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీంద్రచారి,చంద్రకుమార్,కె.శ్రీ కాంత్,సల్ల శైలేష్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి అన్నపూర్ణమ్మ,చాంద్ పాషా,దుర్గేష్ కుమార్,రాజేష్ కుమార్,రాములు,నర్సింగరావు,జాకీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలికను ఇంటికి చేర్చిన జీడిమెట్ల పోలీసులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న జీడిమెట్ల పోలీసులు

తప్పిపోయిన బాలికను తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణ ప్రారంభించి కొన్ని గంటలవ్యవధి లో తల్లిదండ్రుల చెంతకు చేర్చి ఘనత సాధించారు జీడిమెట్ల పోలీసులు. జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌సాగర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తప్పిపోయిన బాలిక హెచ్‌ఎంటి సొసైటీ లో ఉన్న ట్లు గుర్తించి వివరాలు సిటిజన్ జీడిమెట్ల పిఎస్‌గ్రూప్‌లో పెట్టడం ద్వారా పాప ఆచూకీని వెంటనేగుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. గంటల వ్యవధిలో తమపాప తమకు లభించడంతో తల్లిదండ్రులు పోలీసుల పనితీరును అభినందించారు. సిటిజన్ జీడిమెట్ల పిఎస్‌గ్రూప్ పనితీరును వారు ప్రశంసించారు.

ఐడీహెచ్ కాలనీలో అడివి మైసమ్మ అమ్మవారి విగ్రహం చోరీ

-గంటల వ్యవధిలోనే విగ్రహం పోలీసులు స్వాధీనం

సికింద్రాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: ఆలయంలో చోరీకి గురైన అమ్మవారి విగ్రహాన్ని గంటల వ్యవధిలోనే పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన సోమవారం బన్సీలాల్ పేట డివిజన్ ఐడిహెచ్ కాలనీ ప్రాంతంలో చోటు చేసుకుంది. స్థానిక బస్తీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం ఐడిహెచ్ కాలనీ పార్ధి వాడలో గల అడివి మైసమ్మ అమ్మవారి ఆలయంలోకి సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి చొరబడి అమ్మవారి విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు. దీనిని గుర్తించిన బస్తీవాసులు విషయాన్ని విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన వారిని గుర్తించి విగ్రహాన్ని రికవరీ చేయాలని కోరారు. పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు. విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన దొంగను చిలకలగూడ పోలీసులు గుర్తించి పట్టుకొని విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న విగ్రహాన్ని ఆలయ కమిటీ సభ్యులకు పోలీసులు అప్పగించారు. చోరీకి గురై లభ్యమైన అమ్మవారి విగ్రహా న్ని మంగళవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పున ప్రతిష్ఠ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సకాలం లో స్పందించి ఎంతో మహిమ కలిగిన అమ్మవారి విగ్రహా న్ని తిరిగి అప్పగించడం పట్ల బస్తీ వాసులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసులతో చర్చించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,...

విగ్రహం చోరీకి గురైందని తెలుసుకున్న ఎమ్మెల్యే తల సాని శ్రీనివాస్ యాదవ్ పోలీసులో మాట్లాడారు. విగ్రహా

ఆలయంలో కినిపించని అమ్మవారి విగ్రహం

న్ని దొంగిలించిన వారిని గుర్తించాలని సోమవారం ఉద యం ఆదేశించారు. విగ్రహం దొరికిన అనంతరం బీఆర్ ఎస్ పార్టీ నేతలతో మంగళవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పునప్రతిష్ఠ చేసేందుకు ఏర్పాట్లు చేయాల్సిం దిగా ఆదేశించారు.

కుట్రకోణం దాగి ఉందా....

అమ్మవారి విగ్రహం చోరి ఘటనపై కుట్ర కోణం దాగి వుందా అనే దానిపై సమగ్రమైన విచారణ జరిపించాలని బీజేపీ నేత మర్రి పురురవ రెడ్డి డిమాండ్. మర్రి పురురవ రెడ్డి మధ్యాహ్నము ఆలయం వద్దకు చేరుకొని స్థానిక పార్థి నాయకుల నుండి జరిగిన ఘటన వివరాలను అడి గి తెలుసుకున్నారు. ఇటీవల నగరంలో వరుసగా జరు గుతున్న ఇటువంటి ఘటనల దృష్ట్యా, జరిగిన ఈ ఘట న నిజముగా చోరి చేయాలనే ఉద్దేశముతో జరిగిందా, లేకా ఏదైనా కుట్ర కోణము దాగి వుందా అనే విషయంపై సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.

కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు సమస్యల వెల్లువ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయానికి సమ స్యలతో ప్రజలు వెల్లవెత్తారు. ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజావాణిలో భాగంగా జోనల్ పరిధిలోని నిజాం పేట్, గాజులరామారం, జీడిమెట్ల, చింతల్ సర్కిళ్లనుండి ప్రజలు తమగోడు వెల్లబోసుకున్నారు. గాజులరామారం సర్కిల్ కైసరనగర్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు మ్యూచివల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ సొసైటీ ప్రతినిధులు షేక్ సాజెద్‌చౌష్, ఎం.డి. అతిక్ రెహామాన్, ఛైర్మెన్ సాధుల వేణు, వైస్‌ఛైర్మెన్ బ్రహ్మానాయుడు, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సయ్యద్ షఫీ, కోశాధికారి ఖయ్యూంల ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పర్వేష్‌కుమార్ పింకేశ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. గాజులరామారం కైసరనగర్‌లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల టెర్రస్‌లనుండి నీరు లీకేజీల పరిష్కారంతోపాటు మరో మూడు బోర్లను నిర్మించాలని వారు జోనల్‌కమిషనర్‌కు విజ్ఞప్తిచేశారు.

కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేశ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మ్యూచివెల్లి ఎయిడెడ్స్ కో ఆపరేటీవ్ సొసైటీ ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి సంబందిత విభాగానికి పంపించి తగుచర్యలు తీసుకుంటానని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ బాచుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని వివిధ కాలనీల లో భూగర్భడ్రైనేజీ, రోడ్లు, కమ్యూనిటీ నిర్మాణాలకోసం మాజీ కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి స్థానికులతో కలిసి జోనల్ కమిషనర్ లళత్‌కుమార్ పింకేశ్‌కుమార్‌కు సమస్యల పరిష్కారంకోసం వినతిపత్రం సమర్పించారు.

3 సంవత్సరాలు గడుస్తున్నా అలాట్‌మెంట్‌కు నోచుకోని బేగంబజార్ చేపల మార్కెట్

- రోడ్డుపై చేపల అమ్మకాలతో ఇబ్బందులు..
పరిసరప్రాంతాలల్లో తీవ్ర దుర్వాసన

బేగంబజార్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్‌లో 5.కోట్ల25 కోట్ల వ్యయంతో నూతన చేపట్టిన మోడల్ మార్కెట్ ప్రస్తుత శాసనసభ్యులు,నాటి మంత్రిగా కొనసాగిన తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోవ డంలేదు.చేపల అమ్మకాలు చేసే వారనికి అలాట్‌మెం ట్(కేటాయించ)క పోవడంతో చేపల వ్యాపారులు రోడ్డుపైనే అమ్మకాలు చేస్తున్నారు.దీంతో దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు అనేక అవస్థలకు గురవుతు న్నారు.మూడు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర పాడిపరి శ్రమ,మత్స్యశాఖ మంత్రి కొనసాగిన తలసాని శ్రీనివాస్‌యాదవ్ మోడల్ మార్కెట్ భవనం ప్రారంభిం చారు.అంతలోనే ఎన్నికలు రావడంతో నాటి ప్రభుత్వం పరిపాలనపోయి,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దాదాపుగా రెండున్నర ఏళ్లు కావస్తున్నప్పటికి బేగంబజార్ చేపల మార్కెట్ భవనంలో చేపల వ్యాపారులకు అప్పగించడం లేదని వ్యాపారులు తెలిపారు.మూడు అంతస్థులు నిర్మిం చిన మాడల్ మార్కెట్ చేపల భవనం నిరుపయోగంగా మారింది.రోడ్లపై చేపలను అమ్మకాలు చేస్తున్నారు. మురుగునీటి డ్రైనేజీ నుంచి వస్తుందని స్థానికులు ఆందోళన చేసిన సంఘటనలు ఉన్నాయి.ఈ కాంప్లెక్స్‌లో షాపులను కేటాయించేందుకు కూడా తలనొప్పిగా మారే అవకాశం ఉందని,పాలకులు తప్పించుకు తిరుగుతున్నా రు.పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో దాదాపు 980 చమీటర్ల విస్తీర్ణంలో నిర్మిం చనున్న ఈ హోల్‌సేల్ చేపల మార్కెట్ భవనంలో రిటైల్,ప్రాసిసింగ్ సెక్షన్,రెండవ అంతస్తులో ఎండు చేపల విభాగం క్యాంటిన్ వంటి వసతులను కల్పించను న్నారు.ఈ భవనానికి అయ్యే 5.కోట్ల25లక్ష వ్యయంలో 3కోట్లు జిహెచ్ఎంసి భరించగా 2కోట్ల 25లక్షలు జాతీ య మత్స్యఅభివృద్ధి సంస్థ అందచేసింది.ఈమార్కెట్ పరిధిలో 165మంది సభ్యులతో ఒక మత్స్య మార్కెటిం గ్ సహకార సంఘం,49 మంది సభ్యులతో ఒక మహిళా మత్స్యసహకారసంఘాలు ఉన్నట్లు తెలిసింది.ఎప్పుడు కేటాయిస్తారో వేచి చూడాల్సిందే.

కలలు కనడమే కాదు.. సాకారమయ్యేలా సాధన చేయాలి : జెడి లక్ష్మీనారాయణ

హైదరాబాద్,ప్రభాతవార్త,ఏప్రిల్ 20: విద్యార్థులు తాము చదువుకునే సమయంలోనే కలలు కనాలని.. వాటిని సాకారం చేసుకునేందుకు సాధన చేయాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తరుముకొస్తున్న ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్(ఏఐ) తుఫానుకు తట్టుకుని నిలబడాలంటే ప్రతి ఒక్కరూ ఏఐపై పట్టు సాధించాలన్నారు. సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులను అభినందిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాపర్స్ స్టూడెంట్స్‌కి పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చా రు. ఈ పోటీ ప్రపంచంలో తరుముకొస్తున్న ఏఐఈ తుఫానుకు తట్టుకుని నిలబడాలంటే ప్రతి ఒక్కరూ ఏఐపై పట్టు సాధించాలన్నారు. ఇప్పటి నుంచే మీమీ లక్ష్యాలను నిర్ణయించుకుని ప్రతి ఒక్కరు ఏఐ వేగాన్ని అందుకునేలా ప్రయత్నాలు మొదలు పెట్టాలన్నారు. విద్యార్థుల ఆలో చనలు గుర్తించి వారి ఇంట్రెస్టును బట్టి ముందుకు సాగేలా పేరెంట్స్ సహకరించాలన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధించాలంటే ఏప్పటికప్పుడు వారు అప్డేట్ కావాలని.. అందుకోసం మోటివేషన్ పుస్తకాలు చదువు తూ, పాజిటీవ్ ఆలోచనలతో ముందుకు సాగినప్పుడే విజ యం దక్కుతుందన్నారు. సోషల్ మీడియాను వదిలేసి.. భవిష్యత్తు ప్రణాళికలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఆవశ్యకత ఉంతైనా ఉందన్నారు. కరీంనగర్-నిజామాబా ద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ..వర్క్ హార్డ్, స్టే ఫోకస్ట్, డ్రీమ్ బిగ్ ఇవే మీ జీవితాన్ని మార్చగల మూడు సూత్రాల న్నారు.

మనం ఏస్థాయిలో ఉన్నా ప్రతీ కొత్త విషయాన్ని నేర్చుకోవాల్సిందేనని గుర్తుచేశారు. కేవలం మార్కుల కోసం కాకుండా లక్ష్యాన్ని నిర్ణయించుకొని టార్గెట్‌గా ప్ర ణాళికల బద్దంగా చదివితే సాధ్యం కానిదేదిలేదన్నారు.

విద్యా సంస్థల వద్ద పొగాకు విక్రయాలపై పోలీసుల దాడులు

-567 మందిపై కేసులు..రూ.1.10 కోట్ల పొగాకు ఉత్పత్తుల జప్తు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు మొదటిసారిగా ఉక్కుపాదం మోపారు. ఈ సందర్భంగా 567 మందిపై కేసులు నమోదు చేయగా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న పాన్ డబ్బాలతో పాటు టీ దుకాణాలలో వున్న కోటి పది లక్షల రూపాయల ఉత్పత్తులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాల ను సిటీ కొత్వాల్ సజ్జన్నార్ సోమవారం మీడియాకు వె ల్లడించారు. జంట నగరాలలో డ్రగ్స్ కట్టడికి నడుం బిగించిన పోలీసులు ఇందులో భాగంగా విద్యార్థులు మొదట వ్యసపరులుగా మారేందుకు అవ కాశం వున్న పొగాకు ఉత్పత్తులు విద్యా సంస్థల వద్ద వుండకుండా చూసేందుకు దాడులు చేబట్టారు. జంట నగరాలలో ఈ తరహా దాడులు జరగడ ం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. దాడుల సందర్భంగా ఆయా ప్రాంతాలలోని విద్యా సంస్థల వద్ద వున్న పాన్ డబ్బాలతో పాటు టీ దుకా ణాలపై పోలీసులు దాడులు చేసి అక్కడ వున్న సిగరెట్లు, ఈ సిగరెట్లు, గుట్కాలు ఇతర పొగాకు ఉత్ప త్తులను భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఇం తకు ముందే పోలీసులు దీనిపై ఆయా ప్రాంతాలలో ప్రచారం చేయగా తాజాగా దాడులు చేబట్టారు. దాడుల సంద ర్భంగా చార్మినార్ జోన్‌లో 119 కేసులు నమోదు కాగా రాజేంద్రనగర్ జోన్‌లో 102, గోల్కొండ జోన్‌లో 98 కేసులు, ఖైరతాబాద్ జోన్‌లో 78, సికింద్రాబాద్ జోన్‌లో 64, జూ బ్లీహిల్స్ జోన్‌లో 54, శంషాబాద్ జోన్‌లో 52 కేసులు నమోదు చేశారు. విద్యా సంస్థల వద్ద పొగా కు ఉత్పత్తులను అమ్ముతున్న వారిపై కోప్టా చ ట్టంతో పాటు బిఎన్ఎస్‌లోని మరికొన్ని సెక్షన్లు, జువైనల్ జస్టిస్ యాక్ట్‌లోని సెక్షన్ 77, 79, ఈ సిగరెట్ల నిషేధ చట్టం కింద కేసులు నమోదు చే శారు. ఈ దాడుల్లో అన్ని జోన్లలో ఐదు వేల మంది పోలీసులు ఏకకాలంలో దాడు లు నిర్వహించారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులు అమ్మేవారి గురించి సమాచారం వుంటే 8712661601 తెలపాలని సిపి సజ్జన్నార్ కోరారు. వీటిని అమ్మేవారిని ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

తుమ్మల బస్తీలో సమస్యలపై సమరం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని తుమ్మలబస్తీలో సమ స్యలపై సమరం కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి సోమవారం పర్యటించారు. బస్తీలో తాగునీటి సమస్య, కలుషిత నీరు రావడం, వీధిదీపాలు పనిచేయకపోవడం, రోడ్డు దుస్థితి తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లా డిన ఆయన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో యువ నాయకులు నిశాంత్ ముదిరాజ్,

గోవర్ధన్‌రెడ్డికి సమస్యలను వివరిస్తున్న బస్తీవాసులు

అమృత్‌రాజ్, అజయ్, జ్యోతి, ఖైరతాబాద్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు రాజు, కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర జాతిని తిరిగి లెక్కించాలి...లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

సైఫాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కులగణనలో వడ్డెరుల జనాభాను వాస్తవానికి విరుద్ధంగా ప్రకటించిందని జాతీయ వడ్డెర సంఘం ఆరోపిం చింది. ఈ సర్వేను తీవ్రంగా ఖండిస్తున్నామని, రీ సర్వేను చేపట్టి, వడ్డెరుల న్యాయమైన డిమాండ్లను కూడా అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు ఆందోళనా కార్యక్రమాలు చేపడతారని సంఘం నాయకులు హెచ్చరించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పీట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్య క్షుడు వల్లెపు శివకుమార్, యువజన సంఘం జాతీయ అధ్య క్షుడు వేముల భరత్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుక బడి దేశ పునర్‌నిర్మాణంలో భాగస్వాములైన వడ్డెర జాతిని రాష్ట్ర ప్రభుత్వం కులగణనలో తక్కువగా చూపించి, న్యాయ మైన డిమాండ్లను అమలు చేయకుండా అన్యాయం చేస్తున్న దని ఆరోపించారు. తక్షణమే రీ సర్వే చేసి వడ్డెరులకు అన్ని రంగాలలో సమాన అవకాశాలను కల్పించాలని డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న పీట్ల శ్రీధర్. చిత్రంలో వల్లెపు శివకుమార్, వేముల భరత్ తదితరులు ఉన్నారు.

చేశారు. దేశవ్యాప్తంగా వడ్డెరుల వెనుకబడటానికి కారణం ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిన వడ్డెరుల అభివృద్ధిలో ఏలాంటి మార్పులేదన్నారు. వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, విదా ్య, ఉద్యోగ రంగాలలో ప్రోత్సహించాలని, గురుకుల పాఠ శాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో సంఘం నాయకులు మల్లె కృష్ణ, పల్లపు రమేష్, పీట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకమైన విద్యుత్ పరికరాలతోనే ప్రమాదాలు

సర్టిఫైడ్ ఎలక్ట్రీషియన్ ద్వారానే మరమ్మతులు చేయించాలి
తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్క యాదగిరి

హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త: నాసిరకమైన విద్యుత్ పరికరాలతోనే విద్యుత్ ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నవి తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి ఎలక్ట్రికల్ సేమినార్లో అన్నారు. ఈమేరకు సోమవారం జరిగిన ఓకార్యక్ర మంలో వారు మాట్లాడుతూ నగరంలో ఇటీవల జరిగిన సంఘటన పరిశీలిస్తే.. నాసిరకమైన ఎలక్ట్రికల్ బ్యాటరీలు, ఎలక్ట్రికల్ స్విచ్ గేర్, సాకెట్లు. ఎలక్ట్రికల్ కేబుల్లో విద్యుత్ సర్పాలలో హెచ్చుతగ్గులు కారణంగా నిప్పురవ్వలు చెలరేగి ఆస్తి నష్టము సంబంభవిస్తున్నాయని కొన్ని సంఘటనలలో నిమిషాల వ్యవధిలోనే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి ప్రాణ నష్టానికి దారి తీస్తున్నాయన్నారు. కావున భవన యజమా నులు విద్యుత్తు ఉపకరణాలు కొనుగోలు జాగ్రత్తలు పాటించా లని నాణ్యమైన విద్యుత్తు పరికరాలను ఐఎస్ఐ ఉన్న బ్రాండెడ్ ఎలక్ట్రికల్ గూడ్స్ నే కొనుగోలు చేయాలని సూచిం చారు. అలాగే ప్రైవేట్ సెక్టర్‌లో కానీ గవర్నమెంట్ సెక్టర్‌లో గాని పనిచేస్తున్నటువంటి ఎలక్ట్రిషన్లు ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ ద్వారా సర్టిపై చేసిన ఎలక్ట్రిషన్లతోనే విద్యుత్ మరమ్మ తులు చేయించుకోవాలని అన్నారు. నగరంలో 60 శాతం నాశిరకమైన కేబుల్‌లో వాడకం వల్లనే అక్కడక్కడ విద్యుత్తు ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు ఇంటి వైరింగ్ మార్చుకోకపోవడం లోడ్ పెరగడం వంటి కారణాలతో ఈ సంఘటనలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ విషయంలో ఇండస్ట్రియల్ లో గాని కమర్షియల్ కాంప్లెక్స్‌లో గాని సాఫ్ట్వేర్ రంగంలో గానీ గృహ సముదాయంలో గాని ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు ద్వారా సర్టిపై చేసిన ఎలక్ట్రిషన్లతోనే విద్యుత్ మరమ్మతులు చేయించుకోవాలని అప్పుడే విద్యుత్ ప్రమాదం జరగకుండా ఉండడానికి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేమాల బెనర్జీ. శేర్లింగంపల్లి అధ్యక్షులు ఉదయభాస్కర్. పొద్దున గోవర్ధన్. ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

నార్సింగి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పేదల పక్షపాతి అని, సబ్బండ వర్గాల సంక్షేమాభివృద్ధికి సీఏం రేవంత్‌రెడ్డి రేయింబవళ్లు కష్టపడుతున్నారని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండల పరిధిలోని 104.మంది లబ్దిదారులకు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కళ్యాణలక్ష్మీ పతకం నిరుపేద యువతుల వివాహాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రెక్కాడితే గాని డొక్కా డని నిరుపేదలకు చేయూతనిచ్చేందేకే ఈ పతకంను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. ఏటేటా నిధులు పెంచుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతీ ఒక్కరికి కచ్చితంగా కళ్యాణలక్ష్మీ డబ్బులు అందేలా నావంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. సీఏం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా పాలన కొనసాగిస్తున్నారని, పదేళ్ల పాటు ఆయనే సీఏంగా కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు పి.చంద్రశేఖర్‌రెడ్డి, కొండకల్ల రామకృష్ణారెడ్డి, అశోక్ యాదవ్, రామేశ్వరం నర్సిహ్మా, చైర్మన్‌లు టి.మల్లేష్, వేణుగౌడ్, టి.కృష్ణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితాహిల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని డిసికి వినతి

సమస్యలు పరిష్కరించాలని డిసికి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధుల బృందం.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/-FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TGHB COMPELN, P FLOOR, M.MARKET CIRCLE, AT HYDERABAD. ABIL.CE.No. 228 of 2025

Between:
M/s Margadarsi Chit Fond Pvt. Ltd., Tamala Branch rep by its, Forsman/ Branch Manager Pentioner/Disputant
and
M/.A Bhanu and Others ...Respondents/Opponents

Oppotent No.1: Mr.A.Bhanu, S/0 A Sinivas, Dob.23.11.1975, Occ.Prop, M/S Bhanu Gold Silver Merchant, D.NO.1-5-184, Shop No 1, Sai Complex, General Bazar, Kalasiguda, Secunderabad 500003, R/o Plot No.105, H.No.10-148/4/A, Sai Nagar Raju Colony, Near Venkateshwara Temple, Balanagar, Hyderabad 500042.
Opponent No.2: Mr.Proveen Babu, S/o B.Venkatesh, Dol:11.11.1978, Occ:Prop, M/s SVS Overseas Consultant, # 304, 3rd Floor, Beside Bharat Petrol Pump, Led Enclave, Narayanguda 'x' Roads, Hyderabad-500038., R/o flat No:303, 3rd floor, Devi Residency, Sripuram Ciny, backside of RTA office, near Lakshmi Venkateshwara Swamy Temple, Moosarambagh, Hyderabad-500013.
Opponent No.3: Mr.Y.Ravinder, S/o Y.Chandra Mouli, Dol:10.04.1973, Occ.Prop, M/s Labdhi Watches, # 16-11-482 A & B, Opp: Venkatadri Theatre, Dilsukhnagar, Hyderabad-500060., R/o Flat No.312, H.No.16-11-22/A, Gyandeep Towers, Near Bus Stop, Sripuram Colony, Opp More Super Market, Moosarambagh, Hyderabad-500036.
Oppurent No:4: Mrs.S.Jyothi, W/o S.Siva prasad, D/o Vihnu Murthy, Dob:08.06.1984, Occ.Prop, M/s Kushi Meggam Materials & Marching Centre, H.No.9-8, Lalitha Nagar, Near Konark Theatra, Dilsukhnagar, Hyderabad-500060., R/o F.No.102, (L.No 9-6/1 To 24, 1 Floor, Ram Ranga Towers, Block-A, Lalith Nagar, Shilpi Apartments, Near Kotter's Theatre, Dilsukhnagar, Hyderabad-500060.
Oppor ent No:5: Mrs.S.Annapurna, (Since Expired as per Lrs. Opp. No.8 To 11).
Opponent No:6: Mr.C.Narender Chary, S/o Late C.Laxmana Chary, Dob. 26.12.1980, Occ.Prog, M/s C.Laxmana Chary Jewllery, Work Shop, H.No:8-36, Shop No.7, Road No.11, Madhurapuri Colony, Hyderabad-500060., R/o H.No:18-7-486/4, Hanuman Nagar, Near Railway Station, Uppuguda, Chatrinaka, Hyderabad-500053.
Oppurent No:7: Mrs.C. Srilatha, W/o C.Ashok Kumar, D/o N.Shankar, Dob:08.02.1985, W/as Scientist-D, Emp.Code:SF0759, Oo ASL-DRDO, Kanchanbagh, Hyderabad-500058., R/o Plot No.11, H.No:3-106/13/10/11, Road No:1, Vinayaka Nagar Colony, Near Pallavi School, Boduppal, Hyderabad-500092.
Opponent No:8: Mr.S.Kondaiah, S/o Not Known, A/a 65 Yrs, R/o H.No:2-3-792/13/E/A, Shanthi Nagar, Opp New Masjid, Golnaza, Amberpet, Hyderabad-500013.
Oppor ent No:9: Mr.S.Shiva Prasad, S/o S.Kondaiah, M/o Late Mrs.S.Annapurna, A/a 38 Yrs, R/o H.No:9-6/1 To 24, Flat No:102, Ram Ranga Towers, Shilpi Apartments, Near Konark Theatre, Lalitha Nagar, Dilsukh Nagar Hyderabad-500060.
Opponent No: 10: Mr.S.Shiva Pratap, S/o S.Kondaiah, M/o Late Mrs.S.Annapurna, A/a 36 Yrs, R/o H.No:2-3-792/13/E/A, Shanthi Nagar, Opp.New Masjid, Golnaka, Amberpet, Hyderabad-500013.
Opponent No:11: Mr.S.Pradeep Kumar, S/o S.Kondaiah, M/o Late Mrs.S.Annapurna, Dob: 15.08.1984, Occ: Employee, R/o H.No:2-3-792/13/E/A, Shanthi Nagar, Opp:New Masjid, Golnaka, Amberpet, Hyderabad-500013.

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.16,53,586/- (Rupees Sixteen Lakhs Fifty Three Thousand Five Hundred Eighty Six Rupees Only) and the same is Posted to 28.04.2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator M.J.Market at Hyderabad At 11.00 AM. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/-FOREMAN/BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITSVARBITRATOR TGHB COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, HYDERABAD-500001. ABR/CF/No. HD 392 of 2025

Between:
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Chikkadpally Branch, Rep by Its Foreman/Branch Manager. ...Petitioner/Disputant
and
Mr Jai Kishan Bishnoi & Others. ...Respondents/Opponents

To
1. Mr.Jai Kishan Bishnoi S/o Hardev Ram, DOB:03.02.1979, Occ:Proprietor, M/s Divya Chemicals, Sy.No.820 & 823, P.No.105/Part, Vishnavi Enclave, Kistapur Road, Medchal(M), Medchal-Malkajgiri Dist-501401, R/c Plot No.182, Raghavendra Colony, Near Ayyappa Swamy Temple, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist-500055.
2. Mr.Mahendra Singh, S/o Jeev Raj, DOB.02.08.1985, Occ: Proprietor, M/s Karishma Chemicals, Sy.No.135, P.No.54, Doolapally, IDA-Jeedimetla, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist-500055, R/o Plot No.162/Part, Raghavendra Colony, Jeedimetla(V), Quthbullapur(M), Medchal-Malkjgiri Dist-500055.
3. Mr.Dinesh S/o Bhirama Ram, DOB.05.04.1995, Occ: Proprietor, M/s. Vishal Enterprises (Chemicals Vendor), Plot No.25 & 26, SY No.819, IDA Medchal, Medchal-Malkajgiri Dist-501401, R/o.Plot No.97P, J.K.Nagar, Subhash Nagar, Quthbullapur(M), Medchal-Malkajgiri Dist-500055.
Prev R/o: Plot No.142, 2nd Floor, Anu Aavaas, Raghavendra Colony, Jeedimetla (V), Quthbullapur (M), Medchal-Malkajgiri Dist-500055.
4. Mr.Sarvan Ram, S/o.Sohan Lal, DOB.10.05.1991, Occ:Proprietor, M/s.Sri Ram Enterprises (Chemicals Vendor), R/o:Plot No.231, 1st Floor, Bhagya Laxmi Colony, Near Hanuman Temple, Jeedimetla (V), Quthbullapur (M), Medchal-Malkajgiri Dist-500055.
5. Mrs.Rekha Bishnoi W/o. Mahendra Singh, D/o Khiya Ram, DOB:15.08.1988, Occ: Proprietor, M/s Mirga Fine Chem, SY.No.135, P.No.54, Doolapally, IDA-Jeedimetla, Quthbullapur(M), Medchal-Malkjgiri Dist-500055, R/o.Plot, No.162/Part, Raghavendra Colony, Jeedimetla(V), Quthbullapur(M), Medchal-Malkajgiri Dist-500055.
6. Mr.Bhoopesha Bishnoi, S/o Narsingh Ram Bishnoi, DOB:01.12.1988, Occ: Proprietor, M/s Samrathal Chemicals, Sy.No.135, Plot No.14, Doolapally, IDA-Jeedimetla, Quthbullapur(M), Medchal-Malkajgiri Dist-500055, R/o H.No.06-105/1/A/12/P, Gayathri Nagar Colony, Godavari Homes, Suchitra, Jeedimetla (V), Quthbullapur(M), Medchal-Malkajgiri Dist-500055
...Respondents/Opponents

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.9,20,780/- (Rupees Nine Lakhs Twenty Thousand Seven Hundred Eighty Only) and the same is posted to 28/04/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, at Hyderabad at 11.30A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be head and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/-FOREMAN/BRANCH MANAGER CHIKKADPALLY BRANCH

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TGHB COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, HYDERABAD-500001. ABR/CF/No. HD 393 of 2025

Between:-
M/s. Margadarsi Chit Fund Pvt.Ltd., Chikkadpally Branch, Rep by Its Foreman/Branch Manager. ...Petitioner/Disputant
and
Mr.Mohd Abdul Qayum & Others... ...Respondents/Opponents

To
1. Mr.Mohd Abdul Qayum S/o Late Mohd Abdul Hakeem, DOB:02.03.1986, Occ: Proprietor, M/s A.Q.Ceramics, # 4-1-584/3, Shop No.3, R.M.Complex, Troop Bazar, Hyderabad-500001, R/o.H.No.6-3-1242/129, 2nd Floor, M.S. Maqtha, Opp:Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082.
2. Mr.Mohd Abdul Kareem S/o Mohd Abdul Hakeem, DOB.15.04.1964, Occ:Proprietor, M/s. H.K.Sanitation, #4-1-584/3, Shop No.7,8 & 9, R.M.Complex, Troop Bazar, Hyderabad-500001., R/o:F.No.102, Grace Signature, Happy Homes Colony, Near Pillar No.213, Attapur, Rajendra Nagar, R.R.Dist-500030.
3. Mr.Mohd Ismail, S/o Late Mohd Abdul Razaq, DOB:16.10.1959, Occ: Property Holder, R/o.H.No.8-7-134/2/2, Plot No.32, Ghori Nagar, Old Bowenpally, Medchal-Malkajgiri Dist-500011.
4. Mr.Rafeeq Ahmed, S/o Nisar Ahmed, DOB:18.06.1960, Occ:Joint Property Holder, R/o.H.No.8-7-193/123/A, Plot No.118, Wesley Teachers Colony, Old Bowenpally, Medchal-Malkajgiri Dist-500011.
5. Mr.Mohd Abdul Azeem, S/o Late Mohd Abdul Hakeem, DOB:20.05.1979, Occ:Proprietor, M/s Supreme Trading Co, # 4-1-569/G/32, Shop No.32 Reliance Complex, Troop Bazar, Hyderabad-500001, R/o.H.No.6-3-1242/129, 2nd Floor, M.S. Maqtha, Opp: Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082
...Respondents/Opponents

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.3,76,800/- (Rupees Three Lakhs Seventy Six Thousand Eight Hundred Only) and the same is posted to 28/04/2026 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, at Hyderabad at 11.30 AM. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be head and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/-FOREMAN/BRANCH MANAGER CHIKKADPALLY BRANCH

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TGHB COMPLEX, 1st FLOOR, M.J.MARKET CIRCLE, HYDERABAD-500001. ABR/CF/No. HD 454 of 2025

Between:-
M/s. Margadarsi Chit Fund Pvt.Ltd., Chikkadpally Branch, Rep by Its Foreman/ Branch Manager ...Petitioner/Disputant
and
Mr.P.G.R.Abhishek & Others. ...Respondents/Opponents

To
1. Mr.P.G.R.Abhishek S/o Late Ponna Laxman Rao Gnaneshwar Rao, DOB:11.01.1982, W/As: Partner, M/s Gayathri Engineers & Contractors, Railway Contractor, R/o: Plot No.9, Sai Nidhi, Krishnapuri Colony, Opp: Partha Saradhi Nilayam, West Marredpally, Secunderabad-500026.
2. Mrs.P.Sarala Rao W/o Ponna Laxman Rao Gnaneshwar Rao, D/o J.Venkatesham, DOB. 01.08.1955, Occ: Land Lady, R/o: Plot No.9, Sai Nidhi, Krishna Bhavan, Krishnapuri Colony, Opp: Partha Saradhi Nilayam, West Marredpally, Secunderabad-500026, Property Add: P.No.45, Flat No.2, IInd Floor(Assessd as P.No.45P, F.No.2/SF), Partha Sarathy Nilayam, Formerly Known As Sai Nidhi, Krishnapuri Colony, West Marredpally, Secunderabad-500026.
3. Mr.Mohammed Abdullah Shareef, S/o Mohammed Osman Shareef, DOB: 19.05.1971, W/As: Asst Loco Shed (Electrical), Emp No.24203328077, O/o Senior Section Engineer, Kachiguda Railway Station, Kachiguda, Hyderabad-500027, R/o H.No.10-2-318/1/78, Feroz Gandhi Nagar, Vijaya Nagar Colony, Near Firdous Mosque, Asif Nagar, Hyderabad-500028. Previous W/As: Asst Loco Shed (Electrical) % Sr.Section Engineer/ OHE/BOM S.C.Railway, Bollaram Railway Station, Secunderabad.
4. Mr.K.Suman, S/o Late K.Harinath, DOB:15/07/1985, Occ: Proprietor, M/s. Hemalatha Enterprises (Cloth Merchant), R/o H.No.3-1-95, Swmay Vivekananda Street, Avulamanda, R.P.Road, Secunderabad-500003.
Previous House Add:R/o H.No.3-1-62/63, Swmay Vivekananda Street, Avulamanda, R.P.Road, Secunderabad.
5. Mr.Bajrang Kumar Fitkiniwala S/o Om Prakash Fitkiniwala, DOB:04.03.1977, Occ: Proprietor, M/s Shubham Sales Corporation, #16-10-127, P.No.233, Sri Krupa Market, Mahaboob Mansion, Malakpet, Hyderabad-500036, R/o. H.No.16-11-11/57, F.No.201, Sri Vrudhi Residency, Saleem Nagar, Malapet, Hyderabad-500036
...Respondents/Opponents

Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.23,905/- (Rupees Twenty Three Thousand Nine Hundred Five Only) and the same is posted to 28/06/202 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, at Hyderabad at 11.30 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be head and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR
Sd/-FOREMAN/BRANCH MANAGER CHIKKADPALLY BRANCH

అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి : శ్రీనివాస్

రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాలతో సన్మానిస్తున్న టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు.

మలక్ పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ రాజ్యసభ సభ్యులుగా నియమితులైన వెంనరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలాను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓల్డ్ మలక్ పేట్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్ గౌడ్

మేంద లక్ష్మణ్ గౌడ్‌ను సన్మానిస్తున్న దేవాలయం కమిటీ చైర్మన్ బాబు శ్రీనివాస్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

ఓల్డ్ మలక్ పేట గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మేంద లక్ష్మణ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం పాటుపడతామని పేర్కొన్నారు. గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మలక్ పేట లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన లక్ష్మణ్ గౌడ్ కు దేవాలయం చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ ల ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ గౌడ్, చిపురు రాజారావు గౌడ్, తాటికొండ శ్యామ్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

ముంతాజ్ కళాశాలలో కొనసాగుతున్న జనగణన శిక్షణ తరగతులు



సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పిస్తున్న ఏఇ వెంకన్న తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

మలక్ పేట ముంతాజ్ కళాశాలలో ముసారాంబాగ్ సర్కిల్ 29 ఆధ్వర్యంలో 20262027 సంవత్సరానికి సంబంధించిన జనగణ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ముసారాంబాగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, జనగణన ఇన్చార్జి అధికారి సోలిపురం భాస్కర్ రెడ్డి సోలిపురం అధ్యక్షతన సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు సోమవారంతో ముగిసాయి. రెండవ బ్యాచ్ శిక్షణ తరగతులు మంగళవారం నుంచి ప్రారంభం అవుతాయని సంబంధిత అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లుతదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సంకల్పం

తుర్కయంజాల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త)

ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ 23వ వార్డు సుందరయ్య నగర్ కాలనీలో ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 23వ వార్డు మాజీ కౌన్సిలర్ కౌన్సిల్ లో ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్ నాయక్ హాజరై, సుందరయ్య నగర్ కాలనీ మరియు లక్ష్మీ నగర్ కాలనీలను బాల్యవివాహ రహిత, బాలకార్మిక రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్య వివాహాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పిల్లల భవిష్యత్తు కోసం విద్య, ఆరోగ్యం ముఖ్యమని వారు తెలియజేశారు. కార్యక్రమంలో డీసీపీ ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్ సరిత, పోలీస్ అధికారులు నరేష్, ఆర్.పీ జ్యోతి, మహిళా సంఘాల సభ్యులు, ఇరు కాలనీల పెద్దలు బోడియనాయక్, కమిటీ సభ్యులు గొబ్బూరి కృష్ణా, రాజు నాయుడు, రాకేష్ నాయక్, రాజు గౌడ్, రాణెమ్మతో పాటు ఆశ్రిత బృందం సభ్యులు పర్వతాలు, మాధవి, పద్మ, వీరబాబు, పవిత్ర, మమత తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వ్యవహార నిర్వహణలో పూర్తి సహకారం



బాధ్యతలు చేపట్టిన జడ్జిలను కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య బృందం...

కుషాయిగూడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మేడ్చల్ మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో కోర్టు వ్యవహారాల విషయంలో పూర్తి సహకారాలు అందిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు రత్తయ్య పేర్కొన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి ఫ్యామిలీ కోర్టులో కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు బాధ్యతలు స్వీకరించారు. హానరబుల్ ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా రాచపూడి శ్రీదేవి, అదనపు ఫ్యామిలీ కోర్ట్ జడ్జిగా కె. ఉమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ కోర్టు వ్యవహారాలు సమర్థవంతంగా సాగేందుకు తాము సహకారం అందిస్తామని బార్ సభ్యులు తెలిపారు. జడ్జిలు బాధ్యతలు తీసుకోవడం ఎంతో ఆనందదాయకమని వేద్యాల పరిష్కారం తొందరగా చేపట్టేందుకు మార్గం సుగమయిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రత్తయ్య, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసన్న, సంయుక్త కార్యదర్శి రవి శంకర్, మహిళా సంయుక్త కార్యదర్శి జలజ, కోశాధికారి పుణ్యరాజు, లైబ్రరీ సెక్రటరీ సాయినాథ్ గౌడ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీగా పవన్ కుమార్ బిఎన్, లేడీ రిప్రెజెంటేటివ్ సుజాత, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నవనీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు బద్రీనాథ్, రాకేష్ ఎన్, నరేందర్, నరేష్, శోభా రాణి, విమల పాల్గొన్నారు.

చెరువు బఫర్‌జోన్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

వర్షాలు పడినప్పుడు జలమయం అయిన కాలనీ

- -ఎగువ ప్రాంతంలో వేల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణాలు
- -సమర్థవంతంగా డ్రైనేజీ వ్యవస్థ లేక స్థానిక కాలనీ వాసుల అవస్థలు
- -రోడ్డు పైన సివరేజ్ పైపుల కుప్పలు.. ఏర్పాటు చేసిన అవుట్‌లెట్ వ్యవస్థ మాయం
- -వర్షాల సమయంలో గోల్ఫ్ కాలనీ వాసుల కష్టాల కడలిలో మునిగి పోయే ప్రమాదం

నేరేడ్ మెట్ , యాప్రల్ డివిజన్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త : అధికారుల ముందు చూపు వైఫల్యం, దీనికి తోడు చెరువుల కబ్జా, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ, చెరువుల బఫర్ జోన్ ల ఆక్రమణ, విచ్చలవిడిగా చెరువు బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు వెలసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ఓ కాలనీ వర్షాకాలం వచ్చిందంటే కాలనీ మొత్తం మరుగునీరు వర్షపు నిరు తో విలవిలలాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తమ సమస్యను పరిష్కరించండి అంటూ పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని గల్ఫ్ కాలనీ వాసి ఎస్ శ్రీనివాసరావు, కాలనీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, యాప్రల్ డివిజన్, నాగిరెడ్డి చెరువు సమీపంలోని గోల్ఫ్ కాలనీలో ప్రాథమిక సదుపాయాల లోపం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలనీ మధ్యలో ఎక్కడికక్కడ పడేసిన భారీ సివరేజ్ పైపులు రహదారులను మూసేసి రాకపోకలను అడ్డుకుంటుండగా, గతంలో ఏర్పాటు చేసిన వర్షపు నీటి అవుట్‌లెట్ మార్గం కనిపించకుండా పోవడంతో వర్షాకాలం ముందే కాలనీ వాసులకు ముంపు భయం పట్టుకుంది. హైడ్రా ద్వారా చెరువుకు కలిపిన అవుట్‌లెట్ మార్గం ప్రస్తుతం లేకపోవడంతో వర్షాలు పడితే కాలనీలో నీరు నిలిచిపోవడం ఖాయం అంటున్నారు. మరోవైపు, ప్రధాన సివరేజ్ లైన్‌కు అనుసంధానం చేయాల్సిన పైపులను కాలనీలో వదిలేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు ఆడుకునే ప్రదేశాల్లోనే పైపులు ఉండటం వల్ల ప్రమాదం పొంచి ఉందని పేర్కొంటున్నారు. హరిప్రియ ఎన్ క్లేవ్ లో విచ్చలవిడిగా బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు నాగిరెడ్డి చెరువు బఫర్ జోన్ అనుకోని అనుకుని ఉన్న హరిప్రియ ఎన్ క్లేవ్ లో గత కొంత కాలంగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు యాదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరేతినట్లు వ్యవరస్తున్నారు. అదేవిధంగా ఏవో ప్రాంతంలో వివిధ బ్రాండ్ కార్పొరేట్ వ్యాపార సంస్థను భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలతో వేలాది అపార్ట్మెంట్లు ఇక్కడ వెలిశాయి. ప్రధానంగా నాగిరెడ్డి చెరువు భవన్లో ఉండడం పట్ల ఆ అపార్ట్మెంట్ల డ్రైనేజీ వ్యవస్థ మొత్తం చెరువు కు అనుసంధానం చేసే ప్రక్రియలో అధికారులు ఉన్నారు. ప్రధానంగా భారీ భూగర్భ డ్రైనేజీ నిర్మాణాన్ని ఏర్పాటు చేయాల్సిన అధికార యంత్రాంగం ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడంతో గత మూడు సంవత్సరాలుగా గల్ఫ్ కాలనీవాసులు వర్షాలు వల్ల తమ కాలనీ వర్షపు నీరు మురుగు నీటిలో మునిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని , దీనితో తమ విచిత్ర రోగాల బారిన పడుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తి, వ్యాధుల ముప్పు పెరిగే అవకాశముందని చెబుతున్నారు. తక్షణమే సివరేజ్ పైపులను ప్రధాన లైన్‌కు అనుసంధానం చేసి, రహదారులపై ఉన్న అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. కాలనీ అభివృద్ధి పట్ల మల్కాజిగిరి జోనల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలని గోల్ఫ్ కాలనీ వాసులు కోరుతున్నారు.

సమసమాజ స్థాపనే బసవేశ్వరునికి నిజమైన నివాళి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,దీపావళి శ్రవణ్

వనస్థలిపురం. ఏప్రిల్.20.ప్రభాతవార్త

సమాజంలో కులవ్యవస్థ,వర్ణవివక్ష,లింగ వివక్షలను గట్టిగా వ్యతిరేకించిన అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు అని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొనియాడారు. వనస్థలిపురంలోని సంపూర్ణ డబల్ బెడ్ రూమ్ వద్ద వనస్థలిపురం వీరశైవ లింగయత్ సమాజం అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వారి 893వ జయంతి ఉత్సవాల సందర్భంగా బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ..1134 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడిలో మాదిరాజు, మాదలంబిక దంపతులకు బసవేశ్వరుడు జన్మించారని తెలిపారు. వేద పండితుల కుటుంబంలో జన్మించిన ఆయన, కళ్యాణ రాజధానిలో ప్రధానమంత్రిగా పనిచేసి సమాజ సేవలో విశేష పాత్ర పోషించారని చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బసవేశ్వరుడు చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు మరియు మాజీ కార్పొరేటర్లు ముద్దగొని రామ్మోహన్ గౌడ్, సామ రంగారెడ్డి, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, గిరిధర్, రవికుమార్, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కందాడై రామానుజాచార్యులు 83వ తిరునక్షత్ర మహోత్సవం

ప్రసంగిస్తున్న డాక్టర్ సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వామి

సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ కందాడై రామానుజాచార్యులు 83వ తిరునక్షత్ర మహోత్సవాన్ని ఆదివారం సాయంత్రం సైదాబాద్ కాలనీలోని శ్రీ సుదర్శన లక్ష్మణ హనుమత్సమేత సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉభయ వేదాంత పండిత పరిషత్తు కందాడై ప్రవచన పీఠము ఆధ్వర్యంలో డాక్టర్ ఆచార్య వేణు సభా నిర్వాహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాస్త్ర రత్నాకర, మహామహోపాధ్యాయ ఉ.వే.ప్ర. డాక్టర్ సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వామి, సభాధ్యక్షులుగా ఉ.వే.ప్ర. డాక్టర్ అప్పన్ డాక్టర్ అప్పన్ కందాడై పెరుమాళ్లాచార్యులు, ఆత్మీయ అతిథులుగా డాక్టర్ ఎస్.శ్రీరంగాచార్యులు, చిలకమర్రి లక్ష్మీనాథాచార్యులు, సుదర్శనం శ్రీనివాసాచార్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కందాడై రామానుజాచార్యుల వారి గొప్పదనాన్ని, ఆయన వ్రాసిన పుస్తకాల గురించి వివరించారు. కందాడై రామానుజాచార్యుల వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వామి మాట్లాడుతూ కందాడై రామానుజాచార్యులను కీర్తించడాన్ని బంగారాన్ని కీర్తించడంతో పోల్చుతూ ప్రసంగించారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామిచే శనివారం ఆవిష్కరింపడిన స్మృత్యంజలి సంచికను తిరునక్షత్ర మహోత్సవానికి హాజరైన వారందరికి పంచిపెట్టారు. కాగా శ్రీ మద్భగవద్రామానుజాచార్య స్వామి వారి 1010వ వార్షిక తిరునక్షత్రోత్సవ ప్రవచనాలను ఈ నెల 20వ తేది సోమవారం నుండి 22వ తేది బుధవారం వరకు ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ వేదాంత పండిత పరిషత్తు కందాడై ప్రవచన పీఠము సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి : రాపోలు రాములు

రామంతాపూర్‌లో జరిగిన మలిదశ ఉద్యమకారుల సదస్సులో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం చైర్మన్ రాపోలు రాములు, జంగయ్య తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మలివిడత ఉద్యమకారులను ప్రభుత్వ ఆదుకోవాలని ఉప్పల్ సర్కిల్ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ ఛైర్మ రాపోలు రాములు డిమాండ్ చేశారు. సోమవారం రామంతాపూర్ ఎస్సీ సేవా సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిదిజగా పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఉప్పల్ చౌరస్తాలో జేఏసీ పిలుపుమేరకు ఎస్సీఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, వంటావార్పు, రాస్తారోకో, ధర్నాలో నిర్వహించి ఎందరో ఉద్యమకారులు జైలు పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం ఉపాధి వదులుకొని ఉద్యమంలో పాల్గొని ఎన్నో నష్టాలు ఎదురు చూశారన్నారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిలు తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పింఛను తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిశీలించి వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఉప్పల్ కేంద్రంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు బైగల్ల జంగయ్య, ప్రధాన కార్యదర్శి కండపల్లి నరసింగరావు, కోశాధికారి ఎస్.చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కేతావత్ కృష్ణానాయక్, నంద నాయక్, డా.అశోక్, ఆర్.బలరాం, తోకట నరేష్, వై.అగ్రిపరాజు, కొంగర శ్రీనివాస్, బి.సత్యనారాయణ, గంజాయి నర్సింగరావు, ఎం.సాయిలు, జె.ప్రభాకర్, మాణిక్యం, కె.విజయ్‌కుమార్, బి.దశరద్, బి.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

చందానగర్‌లో వైభవ్ జ్యూయలర్స్ ప్రారంభం

చందానగర్‌లో వైభవ్ జ్యూయలర్స్ షోరూమ్ ప్రారంభిస్తున్న మల్లారెడ్డి యూనివర్సిటీ ఉపాధ్యక్షురాలు ప్రీతిరెడ్డి, సినీనటి మానస వారణాసి తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కోస్తా ఆంధ్రా తెలంగాణలో 20 బ్రాంచీలతో ప్రముఖ ప్రాధాన్యత కలిగిన వైభవ్ జ్యూయలర్స్ సంస్థ నగరంలో మరోక బ్రాంచీ ప్రారంభించుకుంది. సోమవారం చందానగర్‌లో వైభవ్ జ్యూయలరీ 21వ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అతిథులుగా మల్లారెడ్డి యూనివర్సిటీ ఉపాధ్యక్షురాలు ప్రీతిరెడ్డి, సినీనటి మానస వారణాసి, గ్రేహౌండ్స్, అక్టోపస్ అడిషనల్ డిజి డాక్టర్ అనిల్‌కుమార్, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, కంకటాల టెక్స్‌టైల్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సిఎండి కంకటాల మల్లికార్జునరావు, వైభవ్ సంస్థల సిఎండి భారత మల్లికా రత్నకుమారి గ్రంధి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గొంట్ల రాఖాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీతిరెడ్డి మాట్లాడుతూ వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి, అద్భుతమైన పనితనంగల బంగారు, డైమండ్ ఆభరణాలను ఇప్పుడు చందానగర్‌లో వినియోగదారులకు అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. నటి మానస వారణాసి మాట్లాడుతూ వైభవ్ జ్యూవెలర్స్ అద్భుతమైన ప్రయాణంలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు. వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ జె.రఘునాథ్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఆఫర్‌గా విస్తృత శ్రేణిలో 916 హాల్‌మార్క్‌డ్ బంగారు ఆభరణాలపై ప్రతి గ్రాముకు రూ.777 వరకు తగ్గింపు, డైమండ్ మేకింగ్ చార్జీలపై 100 శాతం తగ్గింపు, సాధారణ వెండి వస్తువులు, పట్టీలపై తయారీ ఛార్జీలు లేకుండా అందిస్తున్నామని తెలిపారు. కాగా, వైభవ్ జ్యూయలర్స్ సంస్థ ఉత్తమ నాణ్యత, అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, రత్నాలు మరియు వెండి ఆభరణములు, పూజా వస్తువు లుతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే.

జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నేరేడ్ మెట్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :

మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవకు ముందుండి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. అదే సందర్భంలో మల్కాజ్గిరి ప్రాంత ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, శాసనసభలో ప్రస్తావించి తగిన పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, వెంకన్న, ముర్గేష్, బాబు, ఉపేందర్, సూరి, బాలకృష్ణ, లంబూ సాయి, రెబ్బ వాసు తదితరులు పాల్గొన్నారు.

గిరీష్,వెంకటేశ్‌లకు దళిత రత్న అవార్డులు

మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న తిమ్మని గిరీష్, గడ్డం వెంకటేశ్‌లు

సరూర్‌నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్‌ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ లోని బాలాపూర్‌కు చెందిన దళిత నాయకులు తిమ్మని గిరీష్, గడ్డం వెంకటేశ్‌లకు ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డులు లభించాయి. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్‌ల ఆశయాలే లక్ష్యంగా పని చేస్తూ దళిత సమాజాన్ని చైతన్యపరుస్తూ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వీరిని దళిత రత్న అవార్డులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఎ క్వార్టర్స్‌లో వీరు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ చేతుల మీదుగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, బిజెఆర్ యువజన సంఘం ఛైర్మన్ కొప్పుల రాజు తదితరుల సమక్షంలో దళిత రత్న అవార్డులను అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అవార్డుల స్ఫూర్తితో దళిత సమాజ సంక్షేమానికి, అంబేద్కర్, బిజెఆర్‌ల ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

నాదర్‌గుల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

దేశభక్తి సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్‌గుల్‌లో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళన సంచాలన సమితి ఆధ్వర్యంలో స్థానిక నాదర్‌గుల్ బస్టాండ్ చౌరస్తాలో ఈ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ హిందూ జాతి గొప్పదనాన్ని, హైందవ ధర్మాన్ని వివరించారు. సమ్మేళనాన్ని పురస్కరించుకొని చిన్నారులు నిర్వహించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సమ్మేళన సభకు నేషనలిస్ట్ హబ్ సిఇఓ సాయికృష్ణ, జ్ఞాన నిధి ట్రస్ట్ ప్రతినిధి, ఎక్స్ సర్వీస్‌మన్ శ్రీనివాస్, న్యాయవాది కవిత ముఖ్య వక్తలుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, నాయకులు తోట శ్రీధర్‌రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, పాలుబాయి లక్ష్మణ్, లాలం కొండల్ యాదవ్, శ్రీధర్, బుర్ర కొండల్ పాల్గొన్నారు.

ఎల్‌బి నగర్ యువ నాయకులు ముద్దగౌని మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో వైదేహి నగర్ మెయిన్ రోడ్డులో కరెంట్ ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను వనస్థలిపురం పోలీస్ ఇన్స్పెక్టర్ రవి బాబు ప్రారంభిస్తున్న దృశ్యం

కాకతీయ నగర్‌లో హిందూ సమ్మేళనం ఘన విజయం

నేరేడ్ మెట్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త : నేరేడ్ మెట్ పరిధిలోని కాకతీయ నగర్ బస్తీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఆదివారం రాత్రి ఉత్సాహభరితంగా సాగింది. హిందువుల ఐక్యత సమాజ బలానికి మూలమని, కులాలకతీతంగా ఒకటై ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. నేరేడ్ మెట్ నగర్‌లోని కాకతీయ నగర్ బస్తీలో గౌరీ శంకర్ అపార్ట్మెంట్ వద్ద ఆదివారం రాత్రి హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత సహ ధర్మజాగరణ సమన్వయకర్త శ్రీ రామచంద్రుని శ్రీనివాస్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. మహిళా వక్తగా విశ్వ హిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షురాలు డా. సునీత రామ్మోహన్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మహాయోగి మాణికేశ్వరి మాత మానస మహామందిరం వేద పాఠశాల ఆచార్యులు శ్రీ మల్లికార్జున స్వామి హి రేమట్ విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సమాజంలో హిందువుల ఐక్యత అత్యంత అవసరమని, విభజనలకు తావులేకుండా సమగ్రతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజంపై ప్రతికూల శక్తుల నుంచి రక్షణకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భా గంగా గురు ఆశా శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్యం నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. స్థానిక మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో పాటు పరిసర ప్రాంతాల హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనం సామాజిక ఐక్యతకు దోహదపడే వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో నృసింహ ఇష్టి

సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్న దేవాలయం ప్రతినిధులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోనే అష్టలక్ష్మి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు అయిన సోమవారం సూర్యప్రభ వాహనసేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 9 గంటలకు నృసింహ ఇష్టి కార్యక్రమాన్ని త్యాగశాలలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా బాల భోగ మంగళ శాసనము, ద్వారాతోరణ, ధ్వజ కుంభారాధన, అభిషేకములు, సూర్యప్రభ వాహనసేవ, యాగశాలలో నిత్య పూర్ణాహుతి, శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, నిత్య వాహనములు, గజవాహన సేవ, ఎదుర్కోలు ఉత్సవములు తదితర కార్యక్రమాలను భక్తుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు శ్రవణ్‌కుమార్, మ్యాడం సుధాకర్‌గుప్తా, బంధం దామోదర్, దాచేపల్లి శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, చిలుక ఉపేందర్‌రెడ్డి, కొక్కొండ చంద్రశేఖర్, మాలే శ్రీనివాస్‌గుప్తా, సత్యనారాయణ, మాలే శ్రవణ్‌కుమార్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన ధ్వజస్థంభం, శిఖర ప్రతిష్ట

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ గౌతమ్‌నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్థంభం, శిఖర ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, మామిడి జగన్నాథ్‌రెడ్డి, రవి ముదిరాజ్, బెల్ద నర్సింహాగుప్తా, మధుసాగర్, శ్రీధర్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : జోనల్ కమిషనర్

అజ్మత్‌నగర్‌లో సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, బీరప్పగడ్డ, చిలుకానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పలువురు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు చోట్ల సిసిరోడ్లు, డ్రైనేజీ పనులు ఆమె పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణం, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనుల పురోగతిని సమీక్షించారు. పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను ముందుగానే పూర్తి చేయాలని, నీటి నిల్వలు మరియు వరద సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగవంతంగా నిర్వహించాలని, నిర్మాణం సమయంలో అవసరమైన భద్రతా చర్యలు పాటించాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఇ హరి, డిఇ వెన్నెలగౌడ్, ఎఇ రాజ్‌కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

మద్యం సేవించి నగ్నంగా సంచరించిన వ్యక్తి అరెస్ట్

మలక్ పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మద్యం సేవించి నగ్నంగా సంచరిస్తూ ఓ అపార్ట్మెంట్లోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ కుంభం నరసింహ కథనం ప్రకారం... రాజేందర్ నగర్ లో నివాసం ఉంటున్న సయ్యద్ మహమ్మద్ షాద్ నక్వి (45)కి స్కై లైన్ పేరుతో సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కాగా మహమ్మద్ షాద్ కు ఇద్దరు మగ పిల్లలు, ఒక కుమార్తె ఉన్నారు. తన తల్లిదండ్రులకు సంబంధించి మదన్నపేటలో కుర్మగుడాలో మహమ్మద్ షాద్ నివాసం ఉంటున్నాడు. కాగా అతనికి మద్యం ఎక్కువగా త్రాగే అలవాటు ఉంది. ఈ క్రమంలో ఈనెల 13వ తేదీ రాత్రి మాదన్నపేట ఏరియాలో మద్యం తీసుకుని కారులో కూర్చుని తాగుతూ, తిరుగుతూ మలక్ పేట ఏరియా ప్రాంతంలో కార్లో వెళ్తూ ముసారాంబాగ్ వెస్ట్ ప్రశాంత్ నగర్ లోని ఓ అపార్ట్మెంట్స్ లో నగ్నంగా వెళ్లడంతో స్థానికులు గట్టిగా అరవడంతో కార్లు అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో అపార్ట్మెంట్ వాసులు మలక్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగ్నంగా సంచరించిన సయ్యద్ ముహమ్మద్ షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.